మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL / 25 / A4284
ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 132 | 08 బుధవారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-
హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

## పశ్చిమాసియా యుద్ధ ప్రభావం

● ఇప్పటి వరకు పదివేల విమాన సర్వీసుల రద్దు


**న్యూఢిల్లీ,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే విమాన సర్వీసులను దేశీయ విమానయాన సంస్థలు రద్దు చేస్తున్నాయి. యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 10 వేలకు పైగా విమాన సర్వీసులు రద్దయినట్లు పౌరవిమానయాన శాఖ వెల్లడించింది. పశ్చిమాసియాకు భారత్ నుంచి రోజుకు 300 నుంచి 350 వరకు విమాన సర్వీసులు నడుస్తుంటాయి. ఘర్ష ణల కారణంగా ఆ సంఖ్య 80-90కి పడిపోయిందని పేర్కొంది. 'ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్'ను డీజీసీఏ తాత్కాలికంగా సడలించింది. విమాన కార్యకలాపాలకు ఎలాంటి ఆటంకం కలగ కుండా చూసుకు నేందుకే ఈ నిర్ణయమని మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## బెంగాల్‌పై కన్నేస్తే..
# పాక్ ముక్కలే

● పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్
● రెచ్చగొట్టే ప్రకటనలై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంరగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియా లంటూ హెచ్చరికలు చేశారు. భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు.

...మిగతా 2 లో...



## హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై
# కెటిఆర్ ఆగ్రహం



● రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం
● ఇండస్ట్రియ్ పార్క్ పేరుతో భూ దందా
● బిఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం

**హైదరాబాద్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు.

...మిగతా 2 లో...

## ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

● ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
● హర్మూజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
● మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్

02

## పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల
# అరెస్ట్..!

ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ
పరిగిలో భూములు లాక్కునే యత్నం
సిఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు



**హైదరాబాద్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**:పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్లీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు.

...మిగతా 2 లో...




## కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

● బిఆర్ఎస్, బిజెపిలకు అధికారం కల్ల
● నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రంలో పిసిసి చీఫ్

**నాగర్ కర్నూల్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు.

...మిగతా 2 లో...

# గడువుకు ముందే దాడులు

● ఖర్గ్ ద్వీపంపై బాంబులు
● చూస్తూ ఊరుకోమని ఇరాన్ హెచ్చరిక



**వాషింగ్టన్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత చేదాటుతున్నాయి. ట్రంప్ హెచ్చరించినట్లుగానే గడువుకు ముందే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టాయి. విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై కూడా అమెరికా క్షిపణి దాడులు చేసింది. అలాగే కరాజ్ నగరంలో విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చమురు కేంద్రమైన ఖార్గ్ ద్వీపాన్ని లక్ష్యంగా చేసుకుని పలు దాడులు జరిగాయని ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ పేర్కొంది. ఇక ఇరాన్‌లో రైల్వే సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఇరానీయులు రైళ్ల ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అంటే రైళ్లను ఇజ్రాయెల్ చేసుకుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ ముందుగా స్టేషన్లు, రైలు సర్వీసులను నిలిపివేసింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియా యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు.

...మిగతా 2 లో...

## ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్
# నిషేధం..!

● 9వ తేదీ నుంచి 29 వరకు అమలు
● కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్‌పై ఎన్నికల కమిషన్ నిషేధం విధించింది. ఏప్రిల్ 9వ తేదీ ఉదయం 7.00 గంటల నుండి ఏప్రిల్ 29వ తేదీ సాయంత్రం 6.30గంటల వరకు ఎగ్జిట్ పోల్స్ సర్వే నిర్వహించడం, వాటి ఫలితాలను వెల్లడించకూడదని ఎన్నికల కమిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

...మిగతా 2 లో...




## విజయన్, మోడీ ...
# మంచి మిత్రులు...

● రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్
● కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది
● ప్రచారంలో సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు



**తిరువనంతపురం,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్)**: కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారనికేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. ే 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు. కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు.

# గడువుకు ముందే దాడులు

మొదటిపేజీ తరువాయి

అంతేకాకుండా పలువురు కీలక నేతలు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో చెలరేగిపోయింది. గల్ఫ్ దేశాలు లక్ష్యంగా క్షిపణులు ప్రయోగించింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అయితే హోర్ముజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. ఒప్పందం చేసుకోకపోతే 48 గంటల్లో ఇరాన్‌ను సర్వ నాశనం చేస్తామని ట్రంప్ బెదిరించారు. అయితే ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హార్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టా÷-గర్గ÷ట్లపైనా అమెరికా- ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది. తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్-అమెరికాకు ఇరాన్ హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని..ఇక తమ సహనం నశించిందని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని..చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంత రాయం కలిగిస్తామని హెచ్చరించింది.

# ఐదు రాష్ట్రాల్లో ఎగ్జిట్ పోల్స్ నిషేధం..!

మొదటిపేజీ తరువాయి

ఈ నిర్దిష్ట సమయంలో ఎగ్జిట్ పోల్స్ నిర్వహించడం లేదా వెల్లడించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 126ఎను ఉల్లంఘించడమేనని హెచ్చరించింది. ఉల్లంఘించిన వారికి రెండేళ్ల కఠిన కారాగారశిక్ష లేదా జరిమానా , లేదా రెండూ అమలు చేయవచ్చని ఆ ప్రకటనలో తెలిపింది.కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి సహా కేరళ, అస్సాం రాష్ట్రాల్లో ఏప్రిల్ 9న, తమిళనాడులో ఏప్రిల్ 23న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. పశ్చిమబెంగాల్‌లో రెండు దశల్లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు ఏప్రిల్ 30 వెలువడనున్నాయి. కేరళ, పుదుచ్చేరిల్లో మంగళవారం సాయంత్రం 6.00గంటలకు ప్రచారాన్ని నిలిపివేయాల్సి వుండగా, అస్సాంలో సాయంత్రం 5.00గంటల నుండి నిషేధం అమలు కానుంది. పరిమిత సంఖ్యలో పార్టీ కార్యకర్తలు లేదా అభ్యర్థి ఇంటింటికి వెళ్లి చేసే ప్రచారం మినహా, మరే ఇతర ప్రచారానికి అనుమతి లేదు.

# పరిగి వెళుతున్న హరీష్ రావు తదితరుల అరెస్ట్..!

మొదటిపేజీ తరువాయి

పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటు న్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తన్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీ సులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలిం చారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకు న్నారు. పరిగికి చేరుకోకుండా హరీశ్ రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్ రావును అరెస్టు చేసేందుకు యత్నిం చారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకి స్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శిం చారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి

మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు.బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# హరీష్ రావు తదితరుల అరెస్ట్‌పై కెటిఆర్ ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతు లకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకర ణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

మొదటిపేజీ తరువాయి




కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యల పైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం

మొదటిపేజీ తరువాయి

**వాషింగ్టన్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హార్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అమెరికా ప్రతిపాదనలను ఇరాన్ తిరస్కరించడంతో.. ట్రంప్ తాజాగా మరోసారి హెచ్చరికలు చేశారు. ఇరాన్‌లోని పౌర, మౌలిక సదుపాయాలపై దాడులు చేస్తే.. అంతర్జాతీయ నేరంగా పరిగణిస్తామని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ హెచ్చరించినప్పటికీ అమెరికా దాడులు కొనసాగిస్తోంది.ఇరాన్‌లోని ఖర్గ్ ఐలాండ్‌లో ఉన్న దాదాపు 50 లక్ష్యాలపై తమ దళాలు దాడులు జరిపినట్లు అమెరికా వెల్లడించింది. అక్కడి రక్షణ వ్యవస్థలపై కూడా దాడులు చేసినట్లు తెలిపింది. ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకోవడానికి మెరైన్‌లతో ఆపరేషన్ చేపట్టడానికి అగ్రరాజ్యం యోచిస్తున్నట్లు సమాచారం. ఇరాన్‌లోని పలు ప్రాంతాల్లోనూ అమెరికా- ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతున్నాయి. ట్రంప్ వ్యాఖ్యలపై ఇరాన్ స్పందించింది. ఈ రాత్రికి ఇరాన్ నాగరికత తుడిచి పెట్టుకోబోతోందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తిప్పికొట్టింది. అమెరికా, దాని మిత్రదేశాలే పురాతన నాగరికత కలిగిన ఇరాన్ నుంచి మరిచిపోలేని దెబ్బను రుచి చూస్తారంటూ పేర్కొంది. ఈ మేరకు దక్షిణ ఆఫ్రికాలోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.



# సంపాదకీయం

## రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకించంద్ర చటర్జీ

## -నేడు ఆయన వర్ధంతి

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ గేయం వందేమాతరం రచయిత బకీంచంద్ర ఛటర్జీ 26 జూన్ 1838న బెంగాల్‌లోని కంతల్‌పురాలో జన్మించారు . బెంగాల్‌లో మొదటగా బి.ఏ డిగ్రీ పొందిన వ్యక్తి ఈయనే కావడం విశేషం. తండ్రివలెనే ఈయన కూడా డిప్యూటీ కలెక్టరయ్యాడు. స్వస్థాన వేష భాషల పట్ల గౌరవాభిమానాలు కలవాడు. ఇరవై ఏళ్ళు నిండకముందే 'లలిత ఓ మానస్' అనే కవితా సంపుటి రచించాడు. దుర్గేశ్ నందిని, కపాలకుండల, మృణాళిని, దేవీ చౌధురాణి మొదలైన 15 నవలలు రాశాడు. దేశాన్ని మాతృమూర్తిగా సంబో ధిస్తూ... దేశభక్తిని ప్రబోధిస్తూ... 'వందేమాతరం' గేయం రాసిన తర్వాత దానిని 'ఆనంద్‌మఠ్' న వలలో పొందుపరిచాడు. ఈ న వల వివిధ భారతీయ భాషలలో నికి అనువదించబడడం వలన ఈ గేయం దేశవ్యాప్తంగా ప్రచా రాన్ని పొందింది. ఈ గేయాన్ని బహిరంగంగా గానం చేయటాన్ని నాటి ప్రభుత్వం నిషేధించింది. ఈయన 55 ఏళ్ళ వయస్సులో 8 ఏప్రిల్ 1894 లో కలకత్తాలో పరమపదించారు.

వందేమాతరం వందేమాతరం
సుజలాం సుఫలాం మలయజ శీతలామ్
సస్యశ్యామలాం మాతరం వందేమాతరం
శుభ్రజ్యోత్స్న పులకిత యామినీమ్
ఫుల్ల కుసుమిత ద్రుమదళ శోభినీమ్
సుహాసినీం సుమధుర భాషిణీమ్
సుఖదాం వరదాం మాతరం వందేమాతరం
కోటి కోటి కంఠ కలకల నివాద కరాలే
కోటి కోటి భుజై ధృత ఖర కరవాలే
అబలాకేనో మాం ఎతో బలే
బహుబల ధారిణీం నమామి తారిణీం
రిపుదల వారిణీం మాతరం వందేమాతరం
తుమి విద్యా తుమి ధర్మ
తుమి హృది తుమి మర్మ
త్వంహి ప్రాణః శరీరే
బహుతే తుమి మా శక్తి
హృదయే తుమి మా భక్తి
తో మారయి ప్రతిమాగడి మందిరే మందిరే వందేమాతరం
త్వంహి దుర్గా దశ ప్రహరణధారిణీ
కమలా కమలదళ విహారిణీ
వాణి విద్యాదాయినీ, నమామిత్వాం, నమామి కమలాం అమలాం, అతులాం, సుజలాం, సుఫలాం,మాతరం వందేమాతరం
శ్యామలాం, సరలాం, సుస్మితాం, భూషితాం
ధరణీం, భరణీం, మాతరం వందేమాతరం
వందేమాతరం

### వందేమాతర గేయం యొక్క పూర్తి భావం

భారతమాత నీకు వందనం గల గల పారే ప్రవాహావాలతో సుభిక్షమైన పాడి పంటలతో మలయమారుతముల చల్లని గాలులతో, సస్యశ్యామలమైన దేశమా నీకు వందనం



### ఓ భారతమాత నీకు వందనాలు

చల్లని వెన్నలలు కలిగిన రాత్రులతో, వికసించిన పువ్వులు పచ్చని చెట్ల శోభతో స్వచ్ఛమైన నవ్వులు మధురమైన మాటలతో మాకు సుఖములను వరములనిచ్చు మాత నీకు వందనాలు

### ఓ భారతమాత నీకు వందనాలు

కోట్లాది గొంతుకలు నినాధములు కలిగిన, అనేక కోట్ల భుజములు కరములు కలిగిన దేవి అబలలకు బలమునిచ్చు శక్తివి, బహు శక్తులు ధరించిన మాతా , శత్రువులనుంచి మమ్ము రక్షించే మాతల్లి నీకు వందనాలు

### ఓ భారతమాత నీకు వందనాలు

నీవే విధ్యవు నీవే ధర్మము నీవే హృదయము నీవే మర్మము మా శరీరములో ప్రాణము నీవే మాలో శక్తివి నీవే, భక్తివి నీవే మా హృదయ మందిరములో ప్రతిమవు నీవే


### ఓ భారతమాత నీకు వందనాలు

పలు ఆయుధములు చేతపట్టిన దుర్గామాతావు నీవే , పద్మధలమునందు విహరించే లక్ష్మివి నీవే
జ్ఞానాన్ని ప్రసాదించు శారదా మాతవు నీవే తల్లి నీకు నమస్కరించుచున్నాము కమలా అమలా అతులా సుజలా సుఫలా మాత నీకు వందనం ఓ భారతమాత నీకు వందనాలు శ్యామలా సరళా సుశ్మితా అలంకృతా మా భారము మోయు భారత మాత నీకు వందనము ఓ భారతమాత నీకు వందనాలు.

# 1857 సిపాయిల తిరుగుబాటులో ఆంగ్లేయులకు ఎదురు తిరిగిన మొదటి సిపాయి మన మంగళ్ పాండే

## -నేడు ఆయన వర్ధంతి

భారతదేశనికి స్వేచ్ఛ, స్వాతంత్రం కావాలని కలలుకన్న మహనీయుడు అత డు. అతడి పేరు వింటేనే బ్రిటిష్ వారి గుండెలో చలి జ్వరం పుట్టించిన భారతదేశ సింహస్వప్నం. బహుశా ఈ తరం యువకులకు మంగల్ పాండే గురించి అంతగా తెలువకపోవచ్చు కానీ దేశ మొదటి స్వతంత్ర్య సంగ్రామంలో బొబ్బిలి పులిల పోరాడిన ధీరుడు. మంగల్ పాండే 19 జులై 1827న ఉత్తరప్ర దేశ్‌లోని నగ్వ గ్రామంలో దివాకర్, అభైరని పాండే లకు జన్మించాడు. 1857– 58 మధ్య కాలంలో ఉత్త ర, మధ్య భారతదేశంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటు జరిగింది. భారత చరిత్రకా రులు ఈ తిరుగుబాటును ప్రథమ స్వతంత్ర్య సంగ్రా మంగా భావిస్తారు. దశాబ్దాలుగా భారతీయ సిపాయి లకి బ్రిటిష్ అధికారులకీ మధ్యగల జాతీయ, సాంస్కృతిక, సామాజిక వైరుధ్యాలు తిరుగుబాట్లకి దారితీశాయి. బ్రిటిష్ వారికి భారత పాలకులైన మొగలులు, పీష్వాల పట్ల నిర్లక్ష్య వైఖరి లాంటి రాజకీ య కారణాల వల్ల భారతీయులు బ్రిటిష్ పాలనను వ్యతిరేకించారు. డౌహల్సి ప్రవేశపెట్టిన రాజ్యసంక్ర మణ సిద్ధాంతం లాంటివి ప్రజాగ్రహానికి కారణమ య్యాయి. ఈనేపథ్యంలో బ్రిటిష్ వారు సిపాయిలను ఇబ్బందులకు గురిచేశారు. దాని ఫలితంగా 1857 మార్చ్ నెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన సైనికుడు మంగల్ పాండే బ్రిటిష్ సార్జెంట్ మీద దాడిచేసి, అతని సహాయకుడిని గాయపరచాడు. దానికి సార్జెంట్.. మంగల్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి పాండేను బంధించాలని జమిందార్‌ను ఆజ్ఞాపించాడు. అతను కూడా జమిం దార్ ఆజ్ఞను తిరస్కరించాడం ద్వారా సిపాయిల తిరుగుబాటు మొదలైంది. బ్రిటిష్ వారిని భారత సిపాయిలు ఊచకోత కోశారు. దీంతో మంగల్ పాండేను, జమిందార్‌ను బ్రిటిష్ ప్రభుత్వం పట్టుకొని ఏప్రిల్ 8న ఉరితీసింది. పాండే స్ఫూర్తితో మధ్య భారతదేశంలో ఝాన్సీరాణి, నానాసాహెబ్ లాంటి ధీరులు కూడా స్వతంత్ర్య సంగ్రామంలో పోరాడారు. పాండేకు గౌరవార్ధం అప్పటి ప్రభుత్వం 1984లో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేసింది.



# మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

## నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ

**ఇంఫాల్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. బిష్ణుపూర్‌జిల్లాలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ఆగ్రహించిన పోలీసులు ఆందోళనకారులపై కాల్పులకు దిగారని అన్నారు. మంగళవారం తెల్లవారుజామున మొయిరాంగ్ ట్రోంగ్లాబి ప్రాంతంలో ఒక నివాసంపై అనుమానిత వ్యక్తులు జరిపిన బాంబుదాడిలో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల చిన్నారి మరణించగా, తల్లికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ సమీపంలోని రెండు ఆయిల్ ట్యాంకర్స్, ట్రక్‌కు నిప్పటించారు. మోయిరాంగ్ పోలీస్ స్టేషన్ సహా ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో టైర్లను తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. బిష్ణుపూర్ జిల్లాలోని కేంద్ర బలగాల శిబిరంపై దాడి చేశారు. ట్రోంగ్లాయోబికి సుమారు 200 మీటర్ల దూరంలో ఈ శిబిరం ఉంది. ఆగ్రహించిన పోలీసులు వారిపై కాల్పులకు దిగడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

# యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా జాబ్ మేళా కీలకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి టాస్క్, డీట్, జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు సమన్వయంతో పని చేసి జాబ్ మేళాలను నిర్వహించాలని సూచించా రు. మే 1 నుండి 13 వరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలలో జాబ్ మేళాలను నిర్వహించాలని, మే 14 నుండి 24 వరకు ఇతర ప్రాంతాలలో మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని తెలిపారు. మే 25, 26 తేదీలలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయాలని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం నిర్వహణ స్థలం, పాల్గొనే సంస్థల సంఖ్య, కల్పించనున్న ఉద్యోగ అవకాశాలు, అభ్యర్థుల సౌకర్యాలు వంటి ప్రతి అంశాన్ని సూక్ష్మంగా ప్రణాళిక చేయాలని సూచించారు. టాస్క్, ఇతర శిక్షణ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు సరైన శిక్షణ అందించి, జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు. మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువతను సిద్ధం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. టాస్క్ ప్రాంతీయ కేంద్రం ద్వారా నిరుద్యోగ



యువతకు నిరంతరం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమా లు నిర్వహిస్తూ, నైపుణ్యాలతో పాటు అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. యు వత టాస్క్ వంటి సదుపాయా లను పూర్తి స్థాయిలో వినియో గించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే జిల్లా లోని అన్ని డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించా రు. ప్రస్తుత విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులను కూడా సంప్రదించి, జాబ్ మేళా ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని, అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల ను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనా ధికారి ,తిరుపతిరావు జిల్లా పరిశ్రమల అధికారి, కీర్తి కాంత్, టాస్క్ సెంటర్ అధికారి కౌసల్య, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత టీకాల కార్యక్రమం

**(నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి) ఏర్గట్ల, ఏప్రిల్ 7:**

మండల కేంద్రంలోని పశువులకు గాలికుంటూ వ్యాధి నివారణ కోసం ఉచిత టీకాల కార్యక్రమాన్ని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ జి. రాజ్యలక్ష్మి పర్యవేక్షణలో సర్పంచ్ కొలిప్యాక ఉపేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సున్నపు లక్ష్మి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు పశువుల ఆరోగ్య పరిరక్షణలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది పి. నరేందర్ (ఎల్ఎస్ఏ), టి. మధుకర్, స్వప్న, గోపాల మిత్ర, భూమా రెడ్డి పాల్గొన్నారు. అలాగే గ్రామ పెద్దలు రెండ్ల రవి, నర్సయ్య తదితరులు హాజరయ్యారు.



# మండలంలో అక్రమ ఇసుక రవాణా బట్టబయలు

**ఏర్గట్ల ఏప్రిల్ 7 నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల మండలం గుమ్మిర్యాల గ్రామంలో అక్రమ ఇసుక రవాణాను అధికారులు గుర్తించారు. మంగళవారం రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో మండల రెవెన్యూ పరిశీలకుడు గ్రామ రెవెన్యూ సహాయకులతో కలిసి గస్తీ నిర్వహిస్తున్న సమయంలో ఈ విషయం బయటపడింది.ప్యాక్స్ గోదాం వద్ద అక్రమంగా నిల్వ చేసిన 8 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంప్‌ను అధికారులు గుర్తించారు. అనంతరం గుమ్మిర్యాల బ్రిడ్జి కింద వాగు వద్ద తనిఖీలు నిర్వహించగా, ఇసుకతో లోడ్ చేసిన 2 ట్రాక్టర్లను పట్టుకున్నారు. గుర్తించిన ఇసుక డంప్‌తో పాటు 2 ట్రాక్టర్లను సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్‌కు అప్పగించినట్లు ఏర్గట్ల తహసీల్దార్ మల్లయ్య తెలిపారు.





# డంపింగ్ యార్డ్ ను తరలించాలనిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు వినతి

**ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన డంప్ యార్డ్ జేఏసీ నాయకులు,మున్సిపల్ పాలకవర్గం...**

**- డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేయాలని కోరిన నాయకులు.**

**- ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని వెల్లడి.**

**- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి.**

**- హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్):**

వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని,ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్,సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు, హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం అన్నారు.మంగళవారం రోజున సెక్రటేరియట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు,పాలకవర్గం,మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు.ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు.వేస్ట్ టు ఎనర్జీ



ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని,ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయంపై ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,జేఏసీ నాయకులు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి నాయకులు పాల్గొన్నారు.

# అశ్వరావుపేటలో కలెక్టర్ అంకిత్ పర్యటన -- విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల సమగ్ర తనిఖీ...!





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :07**

జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం అశ్వరావుపేట మండలంలో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రతిష్టాత్మక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలపై సమగ్ర పరిశీలనలు చేసి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే భోజనం, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్ నిర్వహణను పరిశీలించిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులను కూడా ఆహార పరిశీలనలో భాగస్వామ్యంగా తీసుకోవాలని, తరగతుల వాతావరణం పరిశుభ్రంగా ఉండేలా చూడమని సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భోజన నిర్వహణ, గ్యాస్ సరఫరా, వంటశాల పరిశుభ్రతను తనిఖీ చేసి, మెనూ పాటించని పరిస్థితులు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టమని ఆదేశించారు. అశ్వరావుపేట ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీచేసిన కలెక్టర్, ఔట్ పేషెంట్, ఇన్-పేషెంట్ విభాగాలు, రక్త పరీక్ష కేంద్రం, మందుల నిల్వ గదులను పరిశీలించి రోగులతో మాట్లాడుతూ అందుతున్న వైద్య సేవలపై అవగాహన పొందారు. ఆసుపత్రిలో రోగులకు అందించే భోజనంలో పోషకాహార పదార్థాలు సరిపడని విషయాన్ని గుర్తించి, నాణ్యమైన ఆహారం అందించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని తనిఖీ చేసి, భౌగోళిక పరిస్థితులు, చేరువ మార్గాలు, మౌలిక సదుపాయాల లభ్యతపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించి పనులు త్వరితగతిన ప్రారంభించమని ఆదేశిం చారు. కలెక్టర్ పర్యటనలో తహసీల్దార్, ఎం పి డి ఓ, మున్సిపల్ కమిషనర్, ఆర్ ఎం, ప్రధానోపాధ్యాయురాలు సంగీత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక

**పెద్దపల్లి ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:**

ఇటీవల తమపై జరుగుతున్న ఆరోపణలు, బ్యానర్లలో చే సిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని తోడేటి బాపు, సంధ్య తెలిపారు. ఉద్దేశ పూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ తమ కుటుంబ ప్రతిష్టను దెబ్బ తీయడానికి ప్రయత్ని స్తున్నా రని వారు ఆరోపించారు. డ బ్బుల వ్యవహారంలో కూడా ఒకసారి రూ.34 లక్షలు, మరోసారి రూ.43 లక్షలు అంటూ భిన్నంగా మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. మ మ్మల్ని, మా కుటుంబాన్ని చెడుగా చూపించేందుకు ఇలా దిగజారి తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని వారు ఆవే దన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్, బంగారం స్కీమ్ పేరుతో మోసం చేశామన్న ఆరోపణలు పూర్తిగా నిరాధా రమని ఖండించారు. తమ వద్ద అన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని, నిజాన్ని బయట పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామ ని తెలిపారు. తమ పరువు తీసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తోడేటి బాబు, సంధ్య కోరారు. అస త్య ప్రచారం కొనసాగిస్తే పరు వు నష్టం దావా వేయడమే కాకుండా, సంబంధిత అధికా రులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిం చారు. అలాగే వారు చేసిన తప్పుకు తమ కుటుం బానికి అందరి ముందు బహి రంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒద్దం చిన్నయ్య, ఒద్దం స్వరూప, కట్ల సరిత, జానకీల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# రామడుగు సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్:

**రామడుగు:నేషనలిస్ట్ వాయిస్:**

రామడుగు సర్పంచ్ మోయిజ్ తండ్రి యూనిస్ అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందారు. మృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ చొప్పదండి శాసనసభ్యులు సుంకే రవిశంకర్ మంగళవారం యూనిస్ భౌతిక గాయానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మోయిజ్ అనీష్ కుటుంబ సభ్యులను పరమర్శించారు.స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు మామిడి తిరుపతి గంట్ల వెంకట్ రెడ్డి పూడూరీ మల్లేశం వీర్ల రవీందర్ రావు జూపాక మునిందర్ పంజాల జగన్ మోహన్ గౌడ్ నాగి శేఖర్ గునుగొండ అశోక్ కుమార్ లంక మల్లేశం మోహన్ రావు అబ్దుల్ అజీజ్ పెసరి రాజమౌళి నరసయ్య లచ్చయ్య ఉప్పల గంగన్న కరబూజ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# కొండాయి పల్లిలో పేద పెళ్లి కూతురు వివాహానికి ఎస్ ఐ ఆర్థిక సహాయం

**చొప్పదండి ఏప్రిల్ 7,నేషనలిస్ట్ వాయిస్**



కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండాయి పల్లి గ్రామంలో పేద పెళ్లి కూతురు వివాహానికి ఎస్ ఐ వంశీకృష్ణ ఆర్థిక సహాయం చేసారు. వివరాల్లోకి వెలితే కొండాయి పల్లి గ్రామానికి చెందిన మైలగాని అనూష పెళ్లికూతురు తండి కోటేష్ చనిపోయారు. తల్లితల్లి జమున కూలి పనులు వ్యవసాయ పనులు చేసుకుంటా జీవిస్తుంది.అనూషకు వివాహం నిశ్చయం కాగా ఇంటి పరిస్థితి ఇబ్బందిగా ఉండటంతో గ్రామ సర్పంచ్ మల్యాల తిరుపతి టవినయ్ సాగర్ఈ పెళ్ళి విషయం గంగాధర ఎస్ ఐ వంశీకృష్ణ దృష్టికి తీసుకెల్లగా వెంటనే ఎస్ ఐ మానవతా దృక్పధంతో స్పందించి 10116 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వగా బాధిత కుటుంబ సభ్యులకు సర్పంచ్ పలువురు గ్రామస్తుల చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్యాల తిరుపతి (వినయ్ సాగర్ )బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతి గౌడ్, చెట్టిపెల్లి తిరుపతి, వేల్పుల ప్రశాంత్, మధు, శ్రీధర్, పోచయ్య, మల్యాల సురేష్ వేముల చంద్రయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎస్ ఐ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తక్కల్ల పల్లిలో ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ ఆద్వర్యంలో బోర్ బావి ప్రారంభం

**చొప్పదండి ఏప్రిల్ 7,నేషనలిస్ట్ వాయిస్**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం తక్కలపెల్లి గ్రామములోని బీసి కాలనీలోఫాతిమానగర్ అడోరేషన్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్సా మరియ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ జిస్సా మరియ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు నీటి కొరతను అధిగమించేందుకు బోర్ వెల్ వేయడం జరిగిందని అన్నారు. బోర్ వెల్ నీరు వాడడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మినారాయణ సొసైటీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ సొసైటీ ప్రతినిధులు. మర్రి మల్లేశం, నరెడ్డి శ్రీనివాసరెడ్డి, రమేష్,రూప,స్రవంతి,మౌనిక 45 మంది గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు --- సీపీ అంబర్ కిషోర్ ఝూ.





## పెండింగ్ కేసులపై సమగ్ర సమీక్ష --- వేగవంతమైన దర్యాప్తుకు ఆదేశాలు.

**నేషనలిస్ట్ వాయిస్, గోదావరిఖని :**

రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల నేర సమీక్షా సమావేశం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు,వారెంట్ల అమలు,పోలీస్ సిబ్బంది పనితీరును సమగ్రంగా సమీక్షించారు. ఇప్పటివరకు నమోదైన కేసులు, పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై సీపీ ప్రత్యేకంగా దృష్టి సారించారు. దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితులకు న్యాయం త్వరితగతిన అందేలా న్యాయాధి కారులతో సమన్వయం పాటించాలని సూచించారు.దొంగతనాల నివారణ మరియు కేసుల ఛేదనపై సమీక్షిస్తూ, నేరస్తులను పట్టుకోవడంలో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని ఆదే శించారు.రికవరీ శాతం పెంచి బాధితులకు వారి సొత్తును తిరిగి అంది ంచేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. చోరీలకు పాల్పడే వ్యక్తులపై హిస్టరీ షీట్లు తెరవాలని తెలిపారు. చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని,ప్రజల భాగస్వామ్యంతో గ్రామాలు,కాలనీలు, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని సూచించారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాల పనితీరును స్టేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశిం చారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం పాటిస్తూ నివారణ చర్యలు చేపట్టాలని సూచిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక “అరైవ్–అలైవ్” కార్యక్రమం ద్వారా ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగా హన పెంచాలని పేర్కొన్నారు. మహి ళలు, చిన్నారులు మరియు వృద్ధుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహ రించి,వారి ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవ్వాలని ఆదేశించారు. పెట్రోలింగ్ మరియు బ్లూ కోల్ట్స్ వాహనాలతో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, జూదం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్,పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్,జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, సీఐలు, ఇన్స్పెక్టర్లు,ఎస్ఐలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :**


ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నుండి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ డిప్యూటీ మేయర్ సల్లా రమ్య ఆర్.ఎం.ఓ.లు భీష్మ శ్రీధర్ ప్రోగ్రామ్ అధికారులు డా. ప్రసాద్ డా. సుధాకర్ నాయక్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుజాత లతో కలిసి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒకరికి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్య ప్రమాణాలు మరింత మెరుగవుతాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని జిల్లాలో 25 ఆరోగ్య కేంద్రాలు 100 ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలు పల్లె పట్టణ దవాఖానాలు మాతా శిశు ఆసుపత్రి ప్రభుత్వ ఆసుపత్రులు ప్రభుత్వ వైద్య నర్సింగ్ కళాశాలల ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల రూపాయల పరిమితికి పెంచి ప్రజా సంక్షేమం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులలో సిబ్బంది నియామకం చేపట్టడం జరుగుతుందని ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని బెల్లంపల్లి లక్షెట్టిపేట ప్రాంతాలలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లాలోని భీమారం కన్నెపల్లి మండల కేంద్రాలలో ప్రజల సౌకర్యం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెన్నూర్ పట్టణంలో సామాజిక ఆరోగ్య కేంద్రం, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్స్ రే ఫోటోథెరపి సేవలు అందిస్తున్నామని నర్సింగ్ కళాశాల పనులు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. ఆరోగ్యం కోసం ఐక్యంగా విజ్ఞాన శాస్త్రం అండతో సమగ్ర ఆరోగ్యాన్ని భవిష్యత్తు కోసం తయారు



చేసుకోవాలని 72 రకాల రక్త పరీక్షలు తెలంగాణ డయాగ్నోస్టిక్స్ ద్వారా అందించడం జరుగుతోందని జాతీయ క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా కేసులను గుర్తించడము మొబైల్ ఎక్రే ద్వారా మారుమూల గ్రామాలలో పరీక్షలు చేయడం, జాతీయ కీటక జనిత వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మాతా శిశు సంరక్షణలో 100 శాతం గర్భవతుల నమోదు ఆసుపత్రులలో ప్రసవాలు సిజేరియన్లు లేకుండా సాధారణ ప్రసవాలపైన ప్రజలలో అవగాహన కలిగించడం జరుగుతుందని తెలిపారు. 100 శాతం టీకాలు ఇప్పించడం అసంక్రమణ వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయడం డయాబెటిస్ బిపి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులను గుర్తించి సరైన వైద్య సేవలు అందించడం జరుగు తుందని 14 సంవత్సరాల వయసు నిండిన బాలికలకు హెచ్ పి వి వ్యాక్సి నేషన్ అందించడం జరుగు తుందని, హోమియోపతి ఆయుర్వేదం లాంటి ఆయుష్ ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు నర్సింగ్ అధికారులు జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్ అల్లాడి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ వైద్యాధికారులు డా. అమర్ డా. రమ్య వైద్య సిబ్బంది నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వ్యాధులు రాకముందే జాగ్రత్తలు తీసుకోవాలి





## మన ఆరోగ్యం.. మనదే బాధ్యత

## మెడికవర్ వైద్యుల వెల్లడి

**కరీంనగర్ ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్)**

వ్యాది వచ్చిన తర్వాత బాధపడేకంటే.. ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని.. మన ఆరోగ్యం.. మనదే బాధ్యతగా అనే బావనతో జీవనశైలిని మార్చుకోవాలని మెడికవర్ వైద్యులు వెల్లడించారు. ప్రపంచ ఆరోగ్య దినో త్సవం సందర్భంగా మంగళవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో ఆరోగ్య అవగహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ... షుగర్, రక్త పోటు, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు వంటి వ్యాధులు వచ్చినప్పుడు సోషల్ మీడియాపై ఆధారపడి స్వయంగా మందులు వాడడం ప్రమాదకరమని హెచ్చరించారు. సరైన పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనల మేరకు చికిత్స పొందడం అవసరమన్నారు. అలాగే మద్యం సేవించడం, పొగ త్రాగడం, డ్రగ్స్ వినియోగం, జంక్ ఫుడ్ తీసుకోవడం వంటి అలవాట్లను మానుకోవాలని సూచించారు. పోషకాహారం తీసుకోవడం, శారీరక వ్యాయామం చేయడం, పనిలో ఒత్తిడిని తగ్గించుకోవడం, మంచి నిద్ర ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చని తెలిపారు. ప్రస్తుతం రోగాలు అరికట్టే వ్యాక్సిన్‌లు అందుబాటులో ఉన్నాయని అవసరాన్ని బట్టి వాటిని తీసుకోవాలని సూచించారు. ఇటీవల 100 మందిని పరీక్షిస్తే 80 మందికి కొలెస్ట్రాల్ సమస్య ఉంటుందని, వారు రెగ్యులర్‌గా చికిత్స పొందకుండా నిర్లక్ష్యం చేస్తూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని వెల్లడిం చారు. అధునాతన వైద్యం అందు బాటులోకి వచ్చిందని గతంలో 40 సంవత్సరాలున్న జీవితకాలం ఇప్పుడు 75 సంవత్సరాలకు పెరిగిందని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 25 మంది వివిధ స్పెషాలిటీల వైద్యులు సేవలందిస్తున్నారని వెల్లడించారు. సమాజంలో ప్రతి వ్యక్తి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకుని, ఆరోగ్య కరమైన అలవాట్లు అలవర్చుకుంటేనే మంచి భవిష్యత్తు సాధ్యమని వైద్యులు స్పష్టం చేశారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్‌హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ లోకేష్, క్రిటికల్‌కేర్ డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ తాహా, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంకుమ పూజలు.

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7.**

కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఉదయం ఆహ్వాన దేవతల కార్యక్రమం నిర్వహించారు. మూల హవన కార్యక్రమాలను వేద పండితుల మధ్య నిర్వహించారు. ఆహ్వాన దేవతల మూలమంత్ర హవనము మరియు ఆహ్వానదేవతల స్వపనము హవనములు, ధాన్యాధివాసము, పుష్పాదివాసము మంగళహారతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శేషం సురేష్ ఆధ్వర్యంలో మహిళలు భారీ ఎత్తున కుంకుమ పూజలను బొడ్రాయి ఏర్పాటు స్థలంలో నిర్వహించారు. అలాగే వేద పండితులు హోమాన్ని కలవడం జరిగింది. మరో రెండు రోజులపాటు ఈ శ్రీదేవి భూదేవి సహిత బొడ్రాయి గ్రామదేవతల ప్రతిష్టాపన మహోత్సవము మరియు పోచమ్మ కొలుపు నిర్వహిస్తారు. నాగారం రేపల్లెవాడ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. దూర ప్రాంతాల నుండి సైతం బంధువులు బొడ్రాయి కార్యక్రమానికి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనేగంటి కుమార్, ఉప సర్పంచ్ ఓడ్నాలశ్రీనివాస్ తో పాటు భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు.





# బాల కార్మికత్వంను నిర్మూలించే బాధ్యత మన అందరి.

## కమాన్ పూర్ మండల ప్రత్యేక అధికారి పి ప్రవీణ్ రెడ్డి.

**కమాన్ పూర్ , నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 07:**

బాల కార్మికత్వంలో నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని కమాన్ పూర్ మండల ప్రత్యేక అధికారి పి ప్రవీణ్ కుమార్ అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం మరియు జిల్లా మహిళా సాధికారత కేంద్రం సౌజన్యంతో కమాన్ పూర్ మండల బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు కోసం సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలల సంక్షేమం, రక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మికత్వం, బడి మానేసిన పిల్లలు, అనాధ పిల్లలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలపై జరిగే వేధింపులను పూర్తిగా అరికట్టేందుకు కమిటీ చురుకైన చర్యలు చేపట్టాలని కోరారు. ప్రతి గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాలల హక్కులను పరిరక్షించాలని సూచించారు. అదేవిధంగా కమాన్ పూర్ మండలాన్ని “బాలల స్నేహపూర్వ మండలం”గా అభివృద్ధి చేయడంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, బాలల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల స్పెషల్ ఆఫీసర్ పి. ప్రవీణ్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో ఇన్‌చార్జ్ సౌమ్య ,మంథని ప్రాజెక్ట్ సిడిపిఓపుష్పలత , ప్రొటెక్షన్ ఆఫీసర్ కనకరాజు మండల వైద్యాధికారి డా. శ్రీచందన కమాన్ పూర్ మండల గ్రామాల సర్పంచ్‌లు,లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాన రామకృష్ణ రెడ్డి , డి సి యు పి యూనిట్‌కు చెందిన శ్యామల, హరీష్ మరియు సతీష్ మండల సమైక్య అధ్యక్షురాలు శిరీష పాల్గొన్నారు.





# కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి

**వరంగల్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ అన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి టీజీఎడ్‌సెట్ కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అన్ని శాఖల అధికారులకు కృతజ్ఞతలు.

## ఆలయ చైర్మెన్ ఇంగిలే రామారావు.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా దాదాపు 13 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజలకు భక్తులకు సహకరించినటువంటి జమ్మికుంట కాటన్ మిల్లర్స్, పారాబోయిల్డ్ రైస్ మిల్లర్స్, రా రైస్ మిల్లర్స్ అన్నదాన కార్యక్రమం, అన్ని శాఖల అధికారులకు జిల్లా యంత్రాంగానికి, పోలీస్ శాఖ, ఆర్ అండ్ బి, ఆరోగ్యశాఖ, ఆర్టీసీ యాజమాన్యం, రెవెన్యూ శాఖ, 108, మున్సిపాలిటీ అధికారులు, పారిశుద్ధ కార్మికులు, 18గ్రామాల గ్రామపంచాయతీ సిబ్బంది, దేవస్థానం అధికారులు, అర్చకులు, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, మిత్రులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక దృష్టి సారించిన పోలీస్ వారికి వారి కుటుంబానికి ఆ సీతారామచంద్ర స్వామి దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా మా పాలకవర్గం తరఫున కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు, ధర్మకర్తలు గోలి కిరణ్, గోడిశాల పరమేష్, కారింగుల రాజేందర్, సింగిరెడ్డి గోపాల్, కురిమిండ్ల చిరంజీవి, ఎడ్ల కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..



# అశ్వాపురంలో గ్యాస్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ :07**

అశ్వాపురం మండల కేంద్రంలో సోమవారం రాత్రి గ్యాస్ కార్యాలయం వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సీతారాంపురం గ్రామానికి చెందిన ఒక వినియోగదారునికి లీక్ అవుతున్న గ్యాస్ సిలిండర్ సరఫరా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటికి తీసుకెళ్లిన అనంతరం గ్యాస్ లీక్ అవ్వడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు సిలిండర్‌ను వెంటనే బయటకు తీసి ప్రమాదాన్ని తప్పించారు. తదుపరి, బాధితుడు లీక్ అవుతున్న సిలిండర్‌ను గ్యాస్ కార్యాలయానికి తీసుకువెళ్లి సిబ్బందిని ప్రశ్నించగా, ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వివాదం సుమారు అరగంట పాటు కొనసాగినట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గ్యాస్ కంపెనీ నిర్వాహకుల నిర్లక్ష్యాన్ని తప్పుబట్టారు. అదేవిధంగా, పర్యవేక్షణలో ఉండాల్సిన సివిల్ సప్లై డిపార్ట్మెంట్, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఇక గ్యాస్ కొరతను ఆసరాగా తీసుకుని, కమర్షియల్ సిలిండర్‌ను సుమారు రూ. 3500కి, డొమెస్టిక్ సిలిండర్లను రూ. 2000 నుంచి రూ. 2500 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.

## సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ

**కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7.**

గ్రామాల్లో ఏర్పాటు చేసే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి–నారాయణ అన్నారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 30 ఏళ్లపై బడిన వారికి బీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్ టెస్టులను ఉచితంగా నిర్వహించారన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, కమాన్ పూర్ మెడికల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఏఎన్ఎం మేటిల్డ , ఆశావర్కర్లు, తదితరులు ఉన్నారు.



# ప్రణవ్ ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన డంప్ యార్డ్ జేఏసీ నాయకులు,మున్సిపల్ పాలకవర్గం..

- డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేయాలని కోరిన నాయకులు.
- ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని వెల్లడి.
- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి.

**హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్):**


వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని,ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్,సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేఏసీ నాయకులు ,హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం అన్నారు. మంగళవారం రోజున సెక్రటేరియట్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, పాలకవర్గం,మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని,ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేఏసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయంపై ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జేఏసీ నాయకులు,కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు,మున్సిపల్ పరిధి నాయకులు పాల్గొన్నారు.



# లక్షలు ఖర్చు చేసి పెట్టిన ఐమాక్స్ లైట్లు బంద్ -- గ్రామాలు మళ్లీ చీకట్లో!

## పనిచేయని వీధి దీపాలతో ప్రజల భద్రత ప్రశ్నార్థకం అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం

**నేషనలిస్ట్ వాయిస్;తాండూర్**



తాండూర్ మండలంల గ్రామాల అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన ఐమాక్స్ (IMAX) వీధి లైట్లు ప్రస్తుతం వెలగకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన ఈ లైట్లు, నిర్వహణ లోపం కారణంగా పనికిరాని స్థితికి చేరుకున్నాయి. చాలా గ్రామాల్లో వారాలుగా, కొన్ని చోట్ల నెలలుగా లైట్లు పనిచేయకపోవడంతో రాత్రి సమయంలో పూర్తిగా చీకటి నెలకొంటోంది. దీనివల్ల మహిళలు, విద్యార్థులు, వృద్ధులు బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడింది. రోడ్లపై ప్రమాదాలు, దొంగతనాలు జరగే అవకాశాలు పెరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం గమనార్హం. లైట్లు పెట్టినప్పుడు ప్రచారం చేసుకున్న అధికారులు, ఇప్పుడు వాటి నిర్వహణలో మాత్రం పూర్తిగా విఫలమయ్యారని గ్రామస్థులు మండిప డుతున్నారు. లైట్లు పెట్టినప్పుడు ఫోటోలు తీసుకున్నారు. ఇప్పుడు అవి వెలగకపోతే చూడటానికి కూడా రావడం లేదు అంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# లైన్ గడ్డ లో రెనె హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 07:**

మంథని మున్సిపల్ 4వ వార్డ్ లైన్ గడ్డ లో కౌన్సిలర్ ఎరుకల స్రవంతిరమేష్ బాబు ల ఆధ్వర్యంలో మంథని రేనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల ఆదేశాల మేరకు మంగళవారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంద జేశారు. కార్యక్రమంలో రెనె హాస్పిటల్ మేనేజర్ రాజా శ్రీను,ఇంచార్జి ఆర్ల శేఖర్, శ్యామ్, స్టాఫ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాబాయ్, నజీర్,అస్మా పాల్గొన్నారు.






## జాతీయస్థాయి ఎస్.జి.ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన రాధికా కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థిని

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్), ఏప్రిల్ : 7




మణుగూరు మండలం సమితి సింగారం పంచాయతీ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో ఉన్న రాధికా కాన్సెప్ట్ స్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని జి. కల్కి అశోక శివాని జాతీయస్థాయి ఎస్.జి.ఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. చైర్మన్ మాట్లాడుతూ జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రతిభ కనబరిచి కఠిన సాధనతో జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఆమె పట్టుదల, కృషి, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయానికి ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని, క్రీడల వల్ల ఆరోగ్యం, క్రమశిక్షణ మెరుగుపడతాయని ఆయన అన్నారు. ఇదే పాఠశాల నుంచి ఈ ఏడాది జాతీయస్థాయి ఎస్.జి.ఎఫ్ హాకీ పోటీల్లో కూడా విద్యార్థులు పాల్గొన్న విషయాన్ని గుర్తుచేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయసింహారెడ్డి, సంపత్ రెడ్డి, పగడాల సతీష్ రెడ్డి, బద్దం శ్రీనివాస్ రెడ్డి, నూకారపు రమేష్, ప్రిన్సిపాల్ ఎం. నరేష్, కోఆర్డినేటర్లు ఉషా, కీర్తి, పీ.ఈ.టి నరేందర్, చంద్రకళతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## రామడుగు సర్పంచ్ మోహిజ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం:

రామడుగు:నేషనలిస్ట్ వాయిస్:

రామడుగు గ్రామ సర్పంచ్ ఎండి మోహిజ్ ఎండి అనిష్ వారి తండ్రి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి యూనిస్ అనారోగ్యంతో సోమవారం రాత్రి పరమపదించారు. వారి కుటుంబాన్ని డిసిసి అధ్యక్షులు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మంగళవారం పరమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న వెంకట్రాంరెడ్డి అంజనీ ప్రసాద్ నేరెళ్ల కవిత రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.



## డి జె ఎఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దార మధు నియామకం

కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7.

డి జె ఎఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దార మధును నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు తంగళ్ళపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కోల శ్రీనివాస్ తెలిపారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు. గత ఆరు సంవత్సరాలుగా వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పలు పోరాటాలలో పాల్గొన్న దార మధును సంఘ బలోపేతం దృష్ట్యా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల్లోని జర్నలిస్టులు దార మధుకు సహకరిఁచాలని కోరారు. ఈ సందర్భంగా దార మధు మాట్లాడుతూ.. తనపై నమ్మకముతో బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘం బలోపేతం కోసం అహర్నిశలు కష్టపడతానని అన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

ప్రహక్రాంతి, మంచిర్యాల :

ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకత వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు తరగతి గదులు భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. వంటశాల సామాగ్రి నిల్వగదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని ఆహారం తయారీ సమయంలో సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని తెలిపారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థుల సంఖ్య విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు ప్రభుత్వం విద్యారంగ బలోపేతానికి అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు రికార్డులు పరిశీలించారు. అధికారులు సిబ్బంది విధులలో సమయపాలన పాటించాలని వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలకు జవాబుదారీతనంగా వ్యవహరించాలని తెలిపారు. అధికారులు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి విధులకు హాజరు కాని 6 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వివిధ ధ్రువపత్రాల కొరకు వచ్చిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సంపత్ రెడ్డి గకుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి

కమాన్ పూర్ నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7.

రామగిరి మండలం సెంటనరీ కాలనీ కి చెందిన గట్ల సుజాత సంపత్ రెడ్డి కుమారుడు శ్రీ చరణ్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబాన్ని ఎలిగేడు మండలం బుహరాన్ పెట్ స్వగ్రామంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాండ్ల మోహన్ ఉమ్మడి కమాన్ పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి, జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ములుమూరి శ్రీనివాస్ కన్యకా పరమేశ్వరి దేవాలయం వ్యవస్థాపకులు దొంతుల సురేష్ పరామర్శించడం జరిగింది. సెంటినరీ కాలనీ లో సంఘమిత్ర సూపర్ మార్కెట్ నడుపుతున్న సంపత్ రెడ్డి ఏకైక కుమారుడు శ్రీ చరణ్ రెడ్డి ప్రమాదంలో మరణించిన వారి కుటుంబంలో తీవ్ర విషయ చాలు పాల్గొన్నాయి వారికి నాయకులు ధైర్యం చెబుతూ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు జమ్మికుంట వాసి ఎంపిక

జమ్మికుంట, నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7..



జమ్మికుంట పట్టణం కేశవపురం 15వ వార్డుకి చెందిన పాతకాల ప్రశాంత్, జాతీయ స్థాయి రోయింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఏప్రిల్ 8 నుండి 12 వరకు ఒడిశా రాష్ట్రంలోని కటక్ నగరంలో నిర్వహించనున్న ఫస్ట్ ఆల్ ఇండియా ఇండోర్ రోయింగ్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ రాష్ట్రం తరఫున ఆయన పాల్గొననున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎస్ పి ఎఫ్, కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్ 2012 సంవత్సరం నుంచి అథ్లెటిక్స్‌లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారు. క్రీడల్లో తన ప్రతిభను కొనసాగిస్తూ రోయింగ్‌లోనూ జాతీయ స్థాయికి ఎంపిక కావడం విశేషం. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, క్రీడాభిమానులు ప్రశాంత్‌కు అభినందనలు తెలుపుతూ పోటీల్లో విజయం సాధించి తెలంగాణ రాష్ట్రానికి, స్వగ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు..

# పామ్ ఆయిల్ సాగుతో అధిక లాభాలు.

## వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్.

కమాన్ పూర్ (పాలకుర్తి) నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 7.

పామాయిల్ సాగుతో అధిక లాభాలు చేకూర్తాయని పాలకుర్తి వ్యవసాధికారి బండి ప్రమోద్ కుమార్ అన్నారు. ఈసాల తక్కలపల్లి గ్రామపంచాయతీలో ఆయిల్ పామ్ పంట పై అవగాహన సదస్సు నిర్వహించారు. కలెక్టర్ ప్రత్యేకత చొరవ తో మరో వంద ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు పెంపుకు బుధవారం పర్యటన నిర్వహించనున్నారు. పాలకుర్తి రైతు సోదరులు కూడా ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవాలని వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ సూచన చేశారు. ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో 3-4 ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చునీ దీనికి ప్రభుత్వం గరిష్ట రాయితీ కూడా అందిస్తుందని అని ఈ సందర్భంగా రామగుండం ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి జయ్యారం ఎం. యోజన ,వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ , రామగుండం ఉద్యానవన శాఖ అధికారి జ్యోతి ,సర్పంచ్ బండి శ్రీనివాస్, ఉపసర్పంచ్ , తిరుమల ఆయిల్ పామ్ ఫీల్డ్ అసిస్టెంట్ టి. ప్రశాంత్ , హెచ్ఈఓ రాము మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## ఆర్టీఐ ఏ వజ్ర ఆయుధం

నేషనలిస్ట్ వాయిస్, మంచిర్యాల :

పారదర్శక పాలనకు ఆర్టీఐ వజ్రయుధం లాంటిదని రాష్ట్ర స్థాయి ఆర్టీఐ అవగాహన సదస్సు రవీంద్ర భారతిలో ఘనంగా జరిగిన సదస్సులో తె లంగాణా రాష్ట్ర కమిషనర్లు డాక్టర్.వర్రే వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు కమిషనర్ శ్రీమతి మొహాసిన పర్వీన్ దేశాల భూపాల్ మరియు సమాచార హక్కు చట్టం జాతీయ వేవస్థాప చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి సూరస్రవంతి మరియు జాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానంద్ మరియు తెలంగాణా రాష్ట్ర కో కన్వీనర్ గడప కృష్ణ మరియు జిల్లాల ఆర్టీ ఐ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఆర్ టి ఐ చట్టం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తి వంతమైన సాధానమని ప్రతి పౌరుడు ప్రభుత్వ వేవస్థలపై ప్రశ్నలుఅడిగి పారదర్శకతను సాధించవచ్చని కమిషనర్లు తెలిపారు ప్రజలకు తమహక్కులపై పూర్తి అవగాహన ఉంటే అవినీతి తగ్గి సామాజంలో న్యాయం సమానత్వం పెరుగుతుందని స్పష్టంచేసినారు ప్రభుత్వ పతకాల అమలు అబిరుద్ధి కార్యక్రమాలు ప్రజానిధుల వినియోగం పై సమాచారం పొందేందుకు ఆర్టీఐ చట్టాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు యువత మహిళలు సామాజిక కార్యకర్తలు ఈ చట్టాన్ని ఉపయోగించి సమాజంలో మార్పు తీసుకు రావాలని సూచించారు అలాగే జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ గారు తెలంగాణా అధ్యక్షులు శ్రీమతి సూరస్రవంతి ప్రసంగించినారు తదుపరి రాష్ట్ర కో కన్వీనర్ గడప కృష్ణ అజాతీయ సహాయ కార్యదర్శి వంగల వివేకానంద్ ప్రతిపాదించగా రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ప్రకాష్ పటేల్ ని చంటి ముదిరాజ్ నియమాక పత్రంఅందజజేశారు.




# ఉత్తమ ఇంఎటీగా రొంటాల సురేష్

హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్)ః

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు రవీంద్ర భారతిలలో తెలంగాణ ప్రభుత్వం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రూరల్ 108కు గాను రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ఉత్తమ ఇఎంటి రొంటాల సురేష్ కుమార్ , ఉత్తమ పైలట్ సుంకరి అశోక్ రెడ్డికి అవార్డులు తెలంగాణ డిప్యూటీ సీఎం ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ గారు మరియు ప్రిన్సిపాల్ సెక్రటరీ క్రిస్టియానో మేడం మరియు హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత మేడం మరియు హైదరాబాద్ కలెక్టర్ గారి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ జువ్ ఉత్తమ పైలట్ కు అవార్డులు తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటించడం జరిగింది. ఇందుకుగాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమానాగేందర్ సార్ మరియు జిల్లా ఈఎంఈ సయ్యద్ ఇమ్రాన్ గారు అభినందించారు



# అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి 24 గంటల దీక్ష

డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ప్రజా పోరాటం ఉధృతి --- నిరాహార దీక్షలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ రూరల్, ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్)ః

హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా కొనసాగుతున్న ప్రజా ఉద్యమం మరింత ఉధృతమైంది. ఈరోజు నిర్వహించిన 24 గంటల నిరాహార దీక్షలో భాగంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరులను స్మరించుకుని నిరాహార దీక్షలో కూర్చున్నారు.ప్రజల ఆరోగ్యం, భవిష్యత్తు, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన ఈ నిరసనకు విశేష స్పందన లభించింది. పెద్ద ఎత్తున మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దీక్షలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు, యువత, మహిళలు దీక్షా స్థలాన్ని నింపివేసి ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ గారు, జేఏసీ కమిటీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడటమే కాకుండా భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ --- ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం ప్రజలపై అన్యాయం అని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రజల తరపున చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ప్రజల ఐక్యతతో ఈ ఉద్యమం విజయవంతం అవుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్



ఏర్పాటు నిర్ణయాన్ని రద్దు చేయాలని జేఏసీ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ద్వారకాపూర్‌లో జల్ మహోత్సవం ఘనంగా...

ప్రతి ఇంటికి స్వచ్ఛజలం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మిషన్ భగీరథతో గ్రామాల్లో ఆరోగ్య భద్రతకు బలం


కలుషిత నీటికి దూరంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

నీటి వృథా తగ్గించాలి... సంరక్షణలో ప్రజల పాత్ర కీలకం

నాణ్యతపై రాజీ లేదు... భగీరథ నీటిపై పూర్తి భరోసా

నేషనలిస్ట్ వాయిస్:తాండూర్

తెలంగాణ పల్లెల్లో ప్రజల దాహార్తిని తీర్చడమే కాకుండా వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని బెల్లంపల్లి సబ్–డివిజన్ డీఈఈ మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం తాండూరు మండలం ద్వారకాపూర్ గ్రామంలో జల్ జీవన్ మిషన్ (మిషన్ భగీరథ) ఆధ్వర్యంలో 'జల్ మహోత్సవం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రతి ఇంటికీ పైపులైన్ల ద్వారా శుద్ధి చేసిన స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తోందని తెలిపారు. ప్రజలు బయట కలుషిత నీటి వనరులను ఉపయోగించడం వల్ల అనారోగ్యాలకు గురికావొచ్చని హెచ్చరిస్తూ, భగీరథ నీటినే వినియోగించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.అనంతరం ల్యాబ్ మైక్రోబయాలజిస్ట్ సిరంగి సంతోష్ మాట్లాడుతూ... మిషన్ భగీరథ నీటి నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేదని తెలిపారు. అత్యాధునిక ల్యాబ్‌లలో నిరంతరం పరీక్షలు నిర్వహిస్తూ, మైక్రోబయాలజికల్ ప్రమాణాలకు అనుగుణంగా నీటిని సరఫరా చేస్తున్నామని చెప్పారు. ప్రజలు ఎటువంటి భయం లేకుండా ఈ నీటిని వినియోగించవచ్చని భరోసా ఇచ్చారు.ఏఈఈ మనోహర్ గ్రామస్థులకు నీటి సరఫరా వ్యవస్థ, ట్యాంకుల నిర్వహణ విధానాలను వివరించారు. నిరంతరాయంగా నీటిని అందించేందుకు సాంకేతిక సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాసడి తిరుపతి, వార్డు సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నీటి సంరక్షణపై అధికారులు ఇచ్చిన సూచనలను ప్రజలు ఆసక్తిగా విన్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల భాగస్వామ్యం, సహకారం ఎంతో అవసరమని అధికారులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.



# రసాయన శాస్త్ర ఆధ్వర్యంలో సూక్ష్మ అధ్యయన విశ్లేషణ రెండు రోజుల కార్యశాల






కరీంనగర్ ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్)

స్థానిక ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల కార్యశాల అనువుల యొక్క స్పెక్ట్రా నానో మెటీరియల్ సూక్ష్మ అధ్యయన విశ్లేషణ గూర్చి జరిగిన కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమేష్ కుమార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అణువుల యొక్క నిర్మాణం గూర్చి తెలియని అణువుల నిర్మాణాలను సమూహంలో గల అణువుల సంఖ్యను సమూహంలోని మలిన సమూహ, సంబంధము కాని అణువుల గుర్తింపులో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని




యువత పరిశోధనల వైపు ప్రయోగాలపై దృష్టి సారించాలని తెలియజేశారు, కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ జి విజయలక్ష్మి, డాక్టర్ ఎం సరసిజా శాతవాహన యూనివర్సిటీ, డాక్టర్ ఆర్ మధు లు పాల్గొని విస్తృత ఉపన్యాసం చేశారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ ఆర్ సంజీవ్, టీ కరుణాకర్, డాక్టర్ ఏ శంకరయ్య, పి రాజేష్ , డాక్టర్ కే సునీత, ఐ గోపి కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .100 డేస్ ఇన్షియేటువ్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ విద్యార్థులకు చదువుల పై ఆసక్తిని పెంపొందించి రసాయన శాస్త్ర ప్రయోగాలపై పరిశోధనలపై ఈ విస్తృత ఉపన్యాసాలు ఏర్పాటు చేసినట్లు మేజర్ ఆర్ సంజీవ్ తెలిపారు.

# కేంద్ర మంత్రిని కలిసిన భద్రాచలం బిజెపి నాయకులు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి (నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ : 07

భద్రాద్రి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు మంగళవారం కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని మంత్రి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంలో భద్రాద్రి సీతారామచంద్ర స్వామి కల్యాణ తలంబ్రాలు మరియు ప్రసాదాలు మంత్రి కి అందజేయబడ్డాయి. భద్రాచలం క్షేత్రం యొక్క ఆధ్యాత్మిక ప్రాధాన్యతను నేతలు మంత్రి కి వివరించారు.సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధమల్ల ఆనంద్ గౌడ్, కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ వెంకట్ జన్ను, కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పార్టీ బలోపేతంపై, ప్రాంతీయ రాజకీయ పరిస్థితులపై చర్చలు జరిగాయి.



# ఆసుపత్రిలో వైద్య సేవలు ఉచితం

- నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు
- పోస్టుమార్టం పూర్తిగా ఉచితం
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లిప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నారని , ఆసుపత్రి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా, డబ్బులు ఆశించినా కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో గోదావరిఖని జనరల్ ఆసుపత్రి పని తీరు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ , రామగుండం నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నా రు. ప్రతి రోగికి సమయానికి నాణ్యమైన వైద్యం అందేలా చూడాలని సూచించారు. అవసరమైన మందులు ఎల్లప్పుడూ స్టాక్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోగుల సౌకర్యాల కోసం గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్.ఓ ప్లాంట్ ఏర్పాటు, ఆసుపత్రి అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, రోగులు మరియు వారి సహాయకుల కోసం అదనపు షెడ్ల నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. సదరం శిబిరాన్ని ప్రత్యేక భవనానికి మార్చినట్లు తెలిపారు. అదే విధంగా జిల్లా మెడికల్ బోర్డు తరలింపును కూడా సమగ్ర ప్రణాళికతో అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అన్ని విభాగాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైద్యులు సమయానికి హాజరు కావడం నిర్ధారించుకోవాలని, వివిధ విభాగాలలో ఉన్న ఖాళీలను అవుట్‌సోర్సింగ్ విధానంలో త్వరితగతిన భర్తీ చేయాలని తెలిపారు. ఆసుపత్రి సేవలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో దయాగ్నస్టిక్ హబ్ ద్వారా ఆరోగ్య పరీక్ష ఫలితాల అందజేతలో పెద్దపల్లి జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ తెలిపారు. ఈ స్థాయిని మరింత మెరుగు పర్చేందుకు గోదావరిఖని జనరల్ ఆసుపత్రికి అవసరమైన పరికరాల జాబితాను అంచనాలతో సిద్ధం చేసి సమర్పించాలని ఆదేశిం చారు. ఈఎన్‌టి విభాగానికి సంబం ధించి అవసరమైన పరికరాలు సమకూర్చి, ఓపీ సేవలు ఆలస్యం లేకుండా రోగులకు అందించాలని సూచించారు. డాటా ఎంట్రీ



ఆపరేటర్ల నియామకంపై ప్రతిపాదనలు పంపిం చాలని ఆదేశించారు. ఆసుపత్రిలో లిఫ్ట్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాల ని తెలిపారు. వార్డులకు సంబంధించిన వైద్యులు ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు తీసుకోకుండా ఉచిత వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. పోస్టుమార్టం ప్రక్రియలు పూర్తిగా ఉచితంగా జరగాలని, ఎవరైనా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. ఫోరెన్సిక్ విభాగంలో వైద్యుల కొరత ఉన్నందున అవసరానికి అనుగుణంగా సిబ్బందిని నియమించు కోవాలని సూచించారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోగికి ఉచితంగా, మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని అధికా రులను ఆదేశించారు. ఆసుపత్రికి కలెక్టర్ అందజేసిన 20 ఏసీలు, 23 ఫ్రిజ్‌లను రోగుల అవసరాలకు అనుగుణంగా సమర్థవంతం గా వినియోగి ంచుకోవాలని, రోగులు, వారి బంధు వులు ఎవరూ నిల్చోకుండా అందరూ కూర్చునే విధంగా తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి నుంచి వచ్చే బయో డిగ్రేడబుల్ చెత్త నిబంధనల ప్రకారం డిస్పోస్ చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ విభాగా ల హెచ్ ఓడిలు ప్రతి నెల ఎన్ని ఆపరేషన్స్ చేస్తున్నారో రికార్డు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం...

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లిప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్:



ప్రజల సమస్యల పరిష్కారాని కి నేరుగా రావచ్చని, మధ్యవర్తులు అవసరం లేదని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష తెలిపారు. ప్రజలకు సేవలు అందించే పేరుతో కొంత మంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలెక్టర్, తదితర ఉన్నతాధికారులను సంప్రదించవచ్చని తెలిపారు. అలాగే బుధవారం నుండి శుక్రవారం వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ తెలిపారు.

# అంగన్వాడి చిన్నారులకు బాలామృతం పంపిణీ చేసిన సర్పంచ్ గట్టయ్య యాదవ్

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 07:**

మంథని మండలం కన్నాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా అంగన్వాడీ సెంటర్లో చిన్నారుల తల్లిదండ్రుల కు బాలమృతం, కోడిగుడ్లు బలహీనంగా ఉన్న చిన్నారులకు బాలమృతం ప్లస్ ప్యాకెట్లను మంగళవారం గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి గట్టయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నారులను జీరో నుంచి ఐదు సంవత్సరాల వరకు ఇక్కడే ఉంచాలని ప్రభుత్వం ఇచ్చే ఫుడ్డు తినడం వల్ల చిన్నారులు బలంగా తయారవుతారని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి సంపత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధుకర్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆయాలు సునీత, లింగమ్మ గ్రామస్తులు జంగిలి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్ పాల్గొన్నారు.




# 18న నిర్వహించే రాష్ట్ర స్థాయి తెలంగాణ ఉద్యమకారుల సమావేశానికి తరలిరండి

**మంథని ప్రతినిధి, నేషనలిస్ట్ వాయిస్, ఏప్రిల్ 07:**

హైదరాబాద్ వేదికగా ఈ నెల 18వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి మంథని నియోజకవర్గ నాయకులు, ఉద్యమకారులు భారీగా తరలిరావాలని మంథని నియోజకవర్గ ముఖ్య ప్రతినిధులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు . హైదరాబాద్‌లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఈ భారీ బహిరంగ సమావేశం జరగనుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ విజయశాంతితో పాటు రాష్ట్ర స్థాయి ముఖ్య నాయకులు హాజరై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మంథని విజయ్ కుమార్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, మండల అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, సభ్యుడు సర్వర్ లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఉద్యమకారుడు, కార్యకర్త బాధ్యతగా ఈ సమావేశానికి తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్న తరుణంలో ఈ సమావేశానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, మంథని గడ్డ నుంచి మన గళాన్ని చాటాలని వారు విజ్ఞప్తి చేశారు.



# ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

## ---అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

**కరీంనగర్ ఏప్రిల్ 07(నేషనలిస్ట్ వాయిస్)**

ఈవియం గోదాం వద్ద నిరంతతరం అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహిశీచాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లక్ష్మి కిరణ్ పోలీస్ గార్డ్ లను ఆదేశించారు. జిల్లా కేంద్రశీ కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాశీను మంగళవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాశీ వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాశీపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్, సి పి ఐ యం పార్టీ ప్రతినిధి నరేష్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.



# పారమిత పాఠశాలలో ఘనంగా పి.బి.ఎల్ అవార్డుల వేడుక




**కరీంనగర్ ఏప్రిల్ 07 (నేషనలిస్ట్ వాయిస్)**

అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో 2025--26 విద్యాసంవత్సరానికి గాను ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ (పి.బి.ఎల్) అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. 6వ నుండి 9వ తరగతి వరకు 200 మంది విద్యార్థుల 80 ప్రాజెక్టులు ప్రదర్శించగా, అందులో ఉత్తమంగా ఎంపికైన 12 ప్రాజెక్టులకు అవార్డులు అందజేశారు.



పరిశోధన, సృజనాత్మకత, వినూత్నత ఆధారంగా ఎంపిక జరిగింది. పి.బి.ఎల్ విధానం ద్వారా విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంపొందుతోందని చైర్మన్ తెలిపారు. గత 10 సంవత్సరాల్లో వేలాది విద్యార్థులు, వందలాది ఉపాధ్యాయులు ఈ విధానం ద్వారా లాభపడినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కరీంనగర్: పోగొట్టుకున్న ఫోన్ అందజేత

**కరీంనగర్ ఏప్రిల్ 07 (నేషనలిస్ట్ వాయిస్)**

మార్చి 1వ బొమ్మకల్ గ్రామానికి చెందిన ఇఫ్తేఖర్ అహ్మద్ తన వివో మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నారు. ఈ మేరకు ఆయన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు సి.ఇ.ఐ.ఆర్ టెక్నాలజీ సహాయంతో ఆ ఫోన్ ఆదిలాబాద్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. సిఐ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ చర్యలు చేపట్టి, ఆ మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా రికవరీ చేశారు. మంగళవారం రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి, రికవరీ చేసిన ఫోన్‌ను యజమాని ఇఫ్తేఖర్ అహ్మద్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రజలు తమ విలువైన వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.




# వచ్చే మూడ్రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు

## పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం

**హైదరాబాద్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

తెలుగు రాష్ట్రల్లో వచ్చే మూడు రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తాజా వివరాల ప్రకారం.. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాల్లో మేఘావృత వాతావరణంతో పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయి. ఇక తెలంగాణలోనూ పలు జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉండగా, సూర్యపేట, వరంగల్, జనగామ, సిద్దిపేట జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఉరుములు, మెరుపులు ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదని సూచించారు. రైతులు, ప్రయాణికులు సైతం వాతావరణ పరిస్థితులను గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. పిడుగులు తాటి చెట్లు, విద్యుత్ స్తంభాల మీద ఎకువగా పడుతుంటాయి. కాబట్టి వర్షం పడుతున్న సమయంలో విద్యుత్ తీగల కింద, ట్రాన్స్ ఫార్మర్ సమీపంలో ఉండకూడదు. ఒక్కోసారి పిడుగు పడ్డ ప్రదేశంలోనే మరోసారి పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ ప్రాంతానికి వెళ్లకూడదు. వర్ష సూచన ఉన్నప్పుడు గొడుగులపై ఇనుప బోర్డులు, కెమెరాలు, సెల్‌ఫోన్లు దగ్గర ఉంచుకోక పోవడం చాలా మంచిది. పశువులను గుడిసెలు, కొట్టాలు, షెడ్లలో కట్టివేయాలి. చెట్ల కింద ఉంచొద్దు. ఉరుములు, మెరుపులతో వర్షం పడినప్పుడు రైతులు పొలాల వద్ద ఉండకూడదు.



# ఆంధ్రజ్యోతి కథనాలు సరికాదు

## నేడు వాటి కార్యాలయాల ముందు నిరసనలు

## ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స

**విశాఖపట్నం,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ వార్తా వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నామని ఏపీ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఎవరైనా విమర్శ చేస్తే విధాన పరంగా ఉండాలన్నారు. ఇందుకు నిరసనగా బుధవారం ఏపీలోని అన్ని జిల్లాల్లో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. మంగళవారం విశాఖపట్నంలోని వైసీపీ కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు కలిపి మావిగాన్ అని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పారని అన్నారు. రాజధాని పరిధిలో వీటిని తీసుకురమ్మని తాము అంటున్నామని.. ఇందులో తప్పు ఏం ఉందని చెప్పారు. తమ నాయకుడు అభిప్రాయాన్ని తాము గౌరవిస్తున్నామన్నారు. అమరావతికి తాము వ్యతిరేకం కాదని...అక్కడ దోపిడీకి మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. కూటమి కృషితోనే భోగాపురం వచ్చిందని ఒప్పు కొంటున్నానని అన్నారు. తాము ఈ ఎయిర్‌పోర్టుకి అన్ని అనుమతులు తెచ్చామని..కానీ ఇప్పుడు ఎయిర్‌పోర్ట్‌కి దారి లేదని ప్రస్తావించారు. అందుకే తాము భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కి దారేదని అడుగుతున్నామన్నారు. రుషికొండ భవనాలు తమ కోసం ఉంచుతున్నారేమోనని అన్నారు. ఏపీలో పరిస్థితులు ఘోరంగా ఉన్నాయని చెప్పారు. మహిళలు రోజుకోకరు హత్యకు గురవుతున్నారని, వారిపై అత్యాచారాలు జరుగుతున్నాయని బొత్స సత్యనారాయణ ఆరోపించారు.

# రుషికొండ భవనాల వినయోగం

## ఆదయ వనరుగా మార్చుకోవాలని నిర్ణయం

**అమరావతి,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

విశాఖ రుషికొండ భవనాల వినియోగంపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ తమ అధ్యయన తుది నివేదికను సిద్ధం చేసింది. సచివాలయంలోని మంత్రి కందుల దుర్గేశ్ కార్యాలయంలో సబ్ కమిటీ ఐదోసారి భేటీ అయ్యింది. మంత్రులు పయ్యావుల కేశవ్, డోలా బాలవీరాంజనేయస్వామి వర్చువల్‌గా హాజరయ్యారు. గత నాలుగు భేటీల్లో తీసుకున్న నిర్ణయాలపై చర్చించిన మంత్రులు.. పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాలపై తుది నివేదిక సిద్ధం చేశారు. రుషికొండ ప్యాలెస్‌ను ప్రజల సందర్శనకు అనుమతించడంతోపాటు ప్రభుత్వానికి ఆదాయ వనరుగా మార్చే దిశగా చర్చలు జరిగాయి. ఈ భవనాల నిర్వహణకు తాజ్, అట్మాస్ఫియర్ కోర్, లీలా, ఫెమా వంటి అంతర్జాతీయ హోటల్ గ్రూపులు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా.. వాటికి అవకాశం కల్పించే అంశంపై కమిటీ చర్చించింది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, రాష్ట్ర కేబినెట్‌లో చర్చించి, తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ తెలిపారు.

# ఎసిబికి చిక్కిన అగ్రివర్సిటీ అసోసియేట్ డీన్

**హైదరాబాద్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

ఎన్ని దాడులు జరుగుతున్నా లంచావతారాలు మారడం లేదు. నిత్యం ఎక్కడో చోట లంచగొండులు పట్టుబడుతూనే ఉన్నారు. ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఒక విత్తన కంపెనీ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కళాశాలతో పాటు, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# సిఎస్‌కెకు ఏమయ్యింది?

## నాయకత్వ సమస్యతో సతమతం

## వరుసగా మూడు మ్యాచ్‌లు ఓటమిపై ఆందోళన

**చెన్నై,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

ఐపిఎల్ మ్యాచ్‌లో అతి పేలవ ప్రదర్శనలో చెన్నై సూపర్‌కింగ్ సిఎస్‌కే ముందున్నది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ధోనీ అందులో ఉన్నంత సేపు ఊపులో ఉన్న సిఎస్‌కె ఇప్పుడు అత్యంత పేలవ ప్రదర్శన ఇస్తోంది. సొంత మైదానం చిదంబరం స్టేడియంలో ఐపిఎల్ మ్యాచ్ అంటే.. పసుపు జెర్సీలతో కళకళలాడుతుంది. అలాంటి చెన్నై సూపర్‌కింగ్స్ ఈ సీజన్‌లో ఆడి 3మ్యాచుల్లోనూ ఘోర పరాజయాలను చవిచూసింది. ఈ ఓటములు కెప్టెన్సీ లోపం కారణంగా వస్తున్నాయా..? ఫినిషింగ్ కింగ్ మహేంద్రసింగ్ ధోనీ, బ్రెవీస్ జట్టుకు అందుబాటులో లేకపోవడమో.. ఇలా జరుగుతున్నాయా.. అనేది సగటు ప్రతి చెన్నై అభిమానిని కలచివేస్తోంది. ధోనీ కెప్టెన్సీ త్యాగం చేసిన తర్వాత రుతురాజ్ గైక్వాడ్ సారథ్యంలో ఆ జట్టు ఆడిన 22మ్యాచుల్లో ఏకంగా 14 మ్యాచుల్లో ఓటమిపాలైంది. ఒకప్పుడు చెన్నై సూపర్‌తో మ్యాచ్ అంటే ప్రత్యర్థి జట్లకు వణుకు పుట్టేది. అంతటి గొప్ప రికార్డు చెన్నై సూపర్‌కింగ్స్ సొంతం. ఆ జట్టు అత్యధికంగా ఐదుసార్లు ఐపిఎల్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. 2010, 2011, 2018, 2021, 2023లలో ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై.. ఆ తర్వాత సీజన్ 2024లో ఆడిన 14మ్యాచుల్లో 7మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. ఇక 2025 సీజన్‌లో అయితే.. 14మ్యాచుల్లో 4మ్యాచుల్లో గెలిచి చిట్టచివరి స్థానంలో నిలిచింది. ఇక 2026సీజన్‌లో ఆడిన 3మ్యాచుల్లోనూ చిత్తుగా ఓడింది. గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో 8వికెట్ల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగి కేవలం 127పరుగులకే కుప్పకూలింది. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు కేవలం 12.1ఓవర్లలోనే ఛేదించింది. ఇక సొంతమైదానం చిదంబరం స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై 209 పరుగుల భారీస్కోర్‌ను కొట్టింది. ఆ లక్ష్యాన్ని పంజాబ్ జట్టు మరో 8బంతులు మిగిలి ఉండగానే ఛేదించి 5వికెట్ల తేడాతో విజయం సాధించింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ)తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకొన్న గైక్వాడ్ నిర్ణయాన్ని బౌలర్లు సద్వినియోగం చేసుకోలేక పోయారు.. దీంతో ఆర్సీబీ 20 ఓవర్లలో 3వికెట్ల నష్టానికి 250పరుగుల భారీస్కోర్ చేసింది. ముఖ్యంగా టిమ్ డేవిడ్(70నాటౌట్; 25బంతుల్లో 3ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగి చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. అనంతరం చెన్నై 19.4ఓవర్లలో 207పరుగులకే కుప్పకూలింది. ఆర్సీబీ చేతిలో 43పరుగుల తేడాతో ఓడిన చెన్నై సూపర్‌కింగ్స్‌కు ఈ సీజన్‌లో వరుసగా ఇది మూడో ఓటమి. దీంతో రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి ప్రధాన కారణంగా.. గైక్వాడ్ కెప్టెన్సీలో చెన్నై ఆడిన 22 మ్యాచుల్లో 14మ్యాచుల్లో ఓటమిపాలైంది. సీజన్ తొలి మ్యాచ్‌లకు మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ, స్టార్ ఆల్‌రౌండర్ బ్రెవీస్ దూరమయ్యారు. ధోనీ గాయం కారణంగా, ఫిట్‌నెస్ కారణాలతో బ్రెవీస్ కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యారు. దీంతో కీపింగ్ బాధ్యతలను టీమిండియా టి20 స్టార్, వరల్డ్‌కప్ విజేత సంజూ శాంసన్ వికెట్ కీపర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. పవర్ హిట్టర్ డెవాల్డ్ బ్రెవిస్ కూడా ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అయితే చెన్నై తదుపరి ఆడే మ్యాచ్‌లకు వీరిద్దరూ అందుబాటులో ఉంటారని సమాచారం. బ్రెవీస్, ధోనీ ఫిట్‌నెస్ సాధించారని వీరిద్దరూ తదుపరి మ్యాచ్‌కు చెన్నై జట్టులో ఎంట్రీకి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. మధ్య ఓవర్లలో విధ్వంసకర బ్యాటింగ్‌తో విరుచుకుపడగల సత్తా బ్రెవీస్ సొంతం. ఇక ఆర్సీబీతో మ్యాచ్‌లో ఓటమి తర్వాత సీఎస్‌కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ మాట్లాడుతూ.. 'తదుపరి మ్యాచ్‌వరకు అంతా సర్దుకుంటుందనే అనుకుంటున్నాం. తర్వాతి మ్యాచ్‌కు మాకు ఐదు రోజుల సమయం ఉంది. ఈ ఓటమి బాధించింది. అయితే, మా ప్రణాళికలకు అనుగుణంగా తదుపరి మ్యాచ్‌లో ముందడుగు వేయగలమనే నమ్మకం ఉంది' అని పేర్కొన్నాడు. చెన్నై తదుపరి మ్యాచ్ సొంత మైదానం చెపాక్ వేదికగా ఏప్రిల్ 11న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది.

# కోమాలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

## కోడై కూస్తున్న మీడియా

**టెహ్రాన్,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ చాలా రోజుల నుంచి కోమాలో ఉన్నారన్న వార్త ఇప్పుడు ప్రపంచమంతా దావానలంలా వ్యాపిస్తోంది. ప్రస్తుతం ఖోమ్ నగరంలో చికిత్స పొందుతున్నారని కోడై కూస్తోంది. ఇరాన్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలలో మొజ్తాబా ప్రమేయం ఏమీ లేదని అంతర్జాతీయ మీడియా అంటోంది. మొజ్తాబా ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్టు అమెరికా– ఇజ్రాయెల్ దేశాల నిఘా సంస్థలకు తెలుసని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. మొజ్తాబా తీవ్ర అనారోగ్యంతో ఉన్నందువల్ల నిర్ణయాలు తీసుకోలేని స్థితిలో ఉన్నారని తెలిపింది అమెరికా–ఇజ్రాయెల్ దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతొల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీంతో ఆయన కుమారుడు మొజ్తాబా ఖమేనీని తదుపరి సుప్రీం లీడర్‌గా ఎన్నుకున్నారు. సుప్రీం లీడర్ అయిన తర్వాత కూడా మొజ్తాబా ఎక్కడా కనిపించలేదు. మొజ్తాబా తీవ్రంగా గాయపడ్డారని, ప్రాణాలు కూడా కోల్పోయి ఉండొచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అప్పట్లో అన్నారు. ఖమేనీని చికిత్స నిమిత్తం రష్యాలోని మాస్కోకు తరలించారని కూడా వార్తలు వచ్చాయి. ÷రిజ్తాబా ఖమేనీ ఇరాన్‌లోనే ఉన్నారని, బయటకు వెల్లడించలేని కారణాల వల్ల ఆయన బహిరంగంగా కనిపించడం లేదని రష్యా రాయబారి తెలిపారు . కాగా, మొజ్తాబా ఖమేనీ ఆరోగ్యంపై వచ్చిన ఈ వార్తలు ఇరాన్ రాజకీయాల్లో కీలక మార్పులకు దారి తీసే అవకాశం ఉంది. అయితే ఇప్పటివరకు ఇరాన్ ప్రభుత్వం లేదా అధికార వర్గాలు ఈ వార్తను అధికారికంగా ధ్రువీకరించలేదు. అందువల్ల ఇప్పటికి ఇవి కేవలం నివేదికల ఆధారంగా వచ్చిన సమాచారం మాత్రమే.

# శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

## 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ

## ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే

## ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10–50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, ఎంఎం సుందరేశ్, అషానుద్దిన్ అమానుల్లా, అరవింద్ కుమార్, ఆగస్టిన్ జార్జ్ మాసి, ప్రసన్న బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు శబరిమల ఆలయంలోకి ప్రవేశం లేదన్న అంశంతో పాటు మరికొన్ని అంశాలను సుప్రీంకోర్టు పరిశీలిస్తున్నది. అయితే సుప్రీం ధర్మాసనం ముందు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. కేరళలోని శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం విషయంలో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వ సమర్థించింది. అయితే ఆ అంశం మత విశ్వాసాలకు చెందుతుందని, మతం పరిధిలోకి వస్తుందని, జుడిషియల్ పరిధిలోకి ఇది రాదని ప్రభుత్వం చెప్పింది. కేంద్రం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన వాదనలు వినిపించారు. ఏదైనా అశాస్త్రీయ విధానం ఉంటే, దాన్ని శాసనాల ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ప్రతి మతపరమైన విధానాన్ని గౌరవించాలని, ప్రతి అంశాన్ని హుందాతనానికి, శరీర స్వేచ్ఛకు ఆపాదించలేమన్నారు. మసీదుకు వెళ్లినా, గురుద్వారకు వెళ్లినా.. ముఖాన్ని కప్పుకోవాల్సి వస్తుందని, అప్పుడు నా గౌరవాన్ని, హక్కును లాక్కున్నారని అనలేమని తుషార్ మెహతా చెప్పారు. మతపరమైన స్వేచ్ఛను రాజ్యాంగం రక్షిస్తుందన్నారు.

# అంతర్జాతీయంగా అనిశ్చితి

## ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు

## నష్టాలతో ప్రారంభం అయిన దేశీయ మార్కెట్లు

**ముంబయి,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ÷నాన్స్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మ్యూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.93గా ఉంది.

# అన్నమయ్య జిల్లాలో విషాద ఘటన

## యువన్యాయవాది దారుణ హత్య

**అన్నమయ్య,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

అన్నమయ్య జిల్లా, పీలేరు నియోజకవర్గం పరిధిలోని కె.వి.పల్లి మండలంలో ఓ న్యాయవాది దారుణహత్యకు గురయ్యాడు. సోమవారం రాత్రి జరిగిన ఈ ఘటనలో న్యాయవాది తల్లిదండ్రులు కూడా గాయపడ్డారు. మంగళవారం న్యాయవాది తరపు కుటుంబ సభ్యుల కథనం మేరకు . వివరాలు ఇలా ఉన్నాయి. పీలేరు న్యాయస్థానంలో న్యాయవాదిగా పనిచేస్తున్న పూజారి ఎల్లయ్య (35) కె.వి పల్లి మండలం, తీతవగుంటపల్లి గ్రామ పంచాయతి, పాతవడ్డిపల్లిలో నివాసం ఉంటున్నారు. గుర్తుతెలియని దుండగులు సుమారు పదిమందికి పైగా న్యాయవాది ఇంటికి వచ్చి, తలుపులు పగలగొట్టి, లోనికి చొరబడ్డారు. ఆ శబ్దానికి నిద్ర మేల్కొన్న ఎల్లయ్య పై వారు రాళ్ళతో దాడి చేసి హతమార్చారు. అడ్డొచ్చిన అతని తల్లిదండ్రులు పూజారి వెంకటరమణ, రెడ్డమ్మలను కూడా గాయపరిచారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారని తెలిసింది. ఈ దాడికి పాత కక్షలే కారణం అయ్యుంటాయని గ్రామస్తులు కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు గ్రామంలో ఒకచోట ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను మరో చోటికి మార్చడంలో ఆ న్యాయవాది ప్రమేయం ఉందన్న అనుమానం కూడా కారణం అయ్యుండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాత్రి సమయంలో జరిగిన ఈ దాడితో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమాచారం అందుకున్న కె.వి.పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, అక్కడి పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. న్యాయవాది హత్యకు పాల్పడిన వ్యక్తులెవరు, దాడి వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటన్న దానిపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. రాత్రి వేళలో చోటు చేసుకున్న ఈ హత్యా సంఘటన గ్రామ ప్రజలను భయాందోళనకు గురిచేసింది. మృతుడికి భార్య శ్రీలేఖ, ఎనిమిదేళ్ల కుమార్తె, ఐదేళ్ల కుమారుడు ఉన్నారు. ఈ ఘటనా సమయంలో మృతుడి భార్య తన పుట్టింటికి వెళ్ళినట్లు తెలుస్తోంది. మృతదేహాన్ని పోలీసులు శవ పరీక్ష నిమిత్తం పీలేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. మంగళవారం ఉదయం విషయం తెలుసుకున్న స్థానిక న్యాయవాదులు కూడా పట్టణ ప్రాంతీయ ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు. పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా

## ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు

## హరీష్ రావు అరెస్ట్‌ను ఖండించిన బిఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్,ఏప్రిల్7 (నేషనలిస్ట్ వాయిస్):**

పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుందని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శిం చారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా మీ అవినీతిని బయట పెడుతూనే ఉంటామని హెచ్చరించారు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

## ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా

## రాష్ట్రాలకు సూచించిన కేంద్రం

**న్యూఢిల్లీ,ఏప్రిల్7(నేషనలిస్ట్ వాయిస్):**

వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీనీ)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

# అట్లీ, అల్లు అర్జున్ మూవీ పోస్టర్ విడుదల

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా సినిమా రూపొందుతోన్న విషయం తెలిసిందే. 'ఎఎ22ఎక్స్ 6'గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన అప్‌డేట్‌ను చిత్రబృందం పంచుకుంది. అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం దీని టైటిల్‌ను ప్రకటించనున్నట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని తెలుపుతూ టీమ్ పంచుకున్న పోస్టర్ అందరిలో ఆసక్తి కలిగించింది. సాధారణంగా టైటిల్ ప్రకటన అంటే హీరో లుక్‌కు సంబంధించిన పోస్టర్‌ను పంచుకుంటారు. కానీ టీమ్ మాత్రం జంతువు పంజా ఉన్న పోస్టర్‌ను షేర్ చేసింది. దీంతో ఈ సినిమా థీమ్‌పై సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. అట్లీ ఏం ప్లాన్ చేస్తున్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ మూవీగా ఇది ముస్తాబవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందులో అల్లు అర్జున్ పాత్ర మూడు కోణాల్లో సాగుతుందని సమాచారం. మోషన్ క్యాప్చర్ టెక్నాలజీ వినియోగంతో పాటు... విజువల్ ఎఫెక్ట్స్‌కి పెద్దపీట వేస్తూ ఈ సినిమాని భారీస్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇందులో ముగ్గురు కథానాయికలు ఉన్నట్లు తెలుస్తోంది. వారిలో దీపికా పదుకొణె పేరు ఇప్పటికే ఖరారైంది.




# ప్రభాస్‌తో ఆదిత్య ధర్ మూవీ

ధురంధర్ 2' ఘన విజయం తర్వాత దర్శకుడు ఆదిత్య ధర్ పేరు ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించి, రికార్డుల సునామీ సృష్టించడంతో ఆయన తదుపరి ప్రాజెక్ట్‌పై ఆసక్తి మరింత పెరిగింది. తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ ఇప్పుడు మరో భారీ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుడుతున్నారని తెలుస్తోంది.టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీలను కలిపి పాన్ ఇండియా స్థాయిలో ఇండియన్ సినిమాను షేక్ చేసేలా ఓ మల్టీస్టారర్‌ను తెరకెక్కించాలనే ఆలోచనలో ఉన్నారట. ఆ చిత్రంలో ప్రభాస్,సూర్య కలిసి నటించబోతున్నారని బాలీవుడ్ సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్ హై వోల్టేజ్ మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండబోతోందని టాక్. ఇద్దరు స్టార్ హీరోలు కావడంతో వారి పాత్రలకు సమాన ప్రాధాన్యం ఉండేలా పవర్‌ఫుల్ క్యారెక్టర్స్‌ను రూపొందిస్తున్నారని సమాచారం. కథ కూడా పాన్ ఇండియా రేంజ్‌లో ఉండి, దేశ విదేశాల్లోని పలు ఇంటర్నేషనల్ లొకేషన్స్‌లో షూటింగ్ ఎ÷–లాన్ చేస్తున్నారట.ప్రభాస్‌కు ఉన్న పాన్ ఇండియా మార్కెట్, సూర్యకు ఉన్న నటనా ప్రతిభ ఈ రెండు కలిస్తే బాక్సాఫీస్ వద్ద భారీ సంచలనం ఖాయం అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. ముఖ్యంగా యాక్షన్ సీక్వెన్స్‌లు, ఎమోషనల్ డ్రామా మధ్య మంచి బ్యాలెన్స్ ఉండేలా స్క్రిప్ట్ సిద్ధం చేస్తున్నారట. అయితే ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అయినప్పటికీ ఈ వార్తలు సోషల్ మీడియా, సినీ వర్గాల్లో వైరల్ అవుతూ అభిమానుల్లో ఆసక్తిని పెంచుతున్నాయి. ప్రభాస్, సూర్య కాంబినేషన్ నిజమైతే ఇది ఇండియన్ సినిమా చరిత్రలోనే ఒక క్రేజీ ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని ఫ్యాన్స్ ఇప్పటికే అంచనాలు పెంచుకుంటున్నారు. ఇక అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి.




# అవును పెళ్లయ్యింది.. నలుగురు పిల్లలు

## విమర్శకులకు నటి త్రిష ఘాటు రిప్లై



కొన్ని రోజులుగా నటి త్రిష పేరు సోషల్ మీడియాలో వైరలవుతోన్న విషయం తెలిసిందే. నటుడు, టీవీకే అధినేత విజయ్‌తో ఆమె రిలేషన్‌లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా త్రిష సినిమాలు మానేస్తున్నారని నటుడు చిత్రా లక్ష్మణన్ ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో చెప్పడం తీవ్ర చర్చకు దారితీసింది. దీనిపై ఆమె తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చారు. ఇన్‌స్టా స్టోరీలో ఈ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. అవును సినిమాలు మానేశాను. ఒక పెద్ద వ్యాపారవేత్తను పెళ్లి చేసుకొని నలుగురు పిల్లల్ని కన్నాను. మీ ఊహాగానాలకు ఇది సరిపోతుందా?. ఈరోజు మీరు వార్తలు రాసుకోవడానికి ఇది చాలా.. మరేదైనా జోడించమంటారా' అంటూ వ్యంగ్యంగా రాసుకొచ్చారు.. దీంతో ఆమె సినిమాలు మానేయనున్నారంటూ వస్తోన్న వార్తలకు చెక్ పడినట్లైంది. అసలేం జరిగిందంటే.. యూట్యూబ్ వేదికగా ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు చిత్రా లక్ష్మణన్ బదులిచ్చారు. ఇకపై సినిమాల్లో కొనసాగాలని త్రిష అనుకోవడం లేదని.. అవకాశాలనూ అందిపుచ్చుకోవడం లేదన్నారు. దీంతో ఎన్నో ఊహాగానాలు మొదలయ్యాయి. ఆమె పాలిటిక్స్‌పై ఫోకస్ పెట్టనున్నారని వార్తలు వచ్చాయి. తాజా పోస్ట్‌తో వీటికి తనదైన స్టైల్‌లో త్రిష బదులిచ్చారు. ప్రస్తుతం ఆమె సూర్య 'కరుప్పు'(తెలుగులో 'వీరభద్రుడు'), 'విశ్వంభర'లో నటిస్తున్నారు.





# అనన్య పాండే మూవీ చాంద్ మేరా దిల్

బాలీవుడ్ యువ నటి అనన్యా పాండే, 'కిల్' సినిమాతో మెప్పించిన లక్ష్య జంటగా నటిస్తున్న కొత్త సినిమా 'చాంద్ మేరా దిల్'. ఈ సినిమా మే 22న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. హైదరాబాద్ నేపథ్యంలో రాబోతున్న ఈ టీజర్ చూస్తుంటే.. ఇదొక స్వచ్ఛమైన క్యాంపస్ లవ్ స్టోరీ అని అర్థమవుతోంది. ముఖ్యంగా ఇంజనీరింగ్ కాలేజీలో ఆరవ్, చాందిని అనే ఇద్దరు విద్యార్థుల మధ్య మొదలైన ప్రేమ, ఆ తర్వాత వారి జీవితాల్లో ఎదురైన మలుపులు, బాధాకరమైన సంఘటనలను ఈ సినిమాలో చాలా ఎమోషనల్‌గా చూపించబోతున్నారు. మరో విశేషమేమిటంటే, ఈ సినిమా షూటింగ్ ఎక్కువ భాగం హైదరాబాద్‌లోనే జరిగింది, ఇది తెలుగు ప్రేక్షకులకు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తోంది. సచిన్–జిగర్ అందించిన మ్యూజిక్ సినిమాకు పెద్ద ప్లస్ కానుంది. నిజానికి ఈ సినిమా ఏప్రిల్‌లోనే రిలీజ్ కావాల్సి ఉంది, కానీ కొన్ని కారణాల వల్ల వాయిదా వేసి, ఇప్పుడు మే 22న థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు.

# పెద్ది విడుదల జూన్‌కు మారినట్లేనా?

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్ది విడుదల తేదీపై గందరగోళం నెలకొంది. మొదట ఈ సినిమాను ఏప్రిల్ 30న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా పరిణామాలు చూస్తుంటే ఆ తేదీకి రావడం కష్టమేనని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల 'చెన్నై లవ్ స్టోరీ' ఈవెంట్‌లో నిర్మాత ఎస్‌కేఎన్ సినిమా వాయిదా పడే అవకాశాలపై వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై వివాదం రేగడంతో ఆయన తర్వాత వివరణ ఇచ్చారు. మరోవైపు, 'రాకాస' టీంతో మాట్లాడిన సమయంలో 'సినిమా లేట్ అవ్వదు' అని రామ్ చరణ్ స్వయంగా చెప్పడంతో ఫ్యాన్స్ కాస్త కూల్ అయ్యారు. అయినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు చూస్తే వాయిదా అనివార్యంగా కనిపిస్తోంది.తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం చిత్ర యూనిట్ రెండు తేదీలను పరిశీలిస్తోంది. జూన్ 4 లేదా జూన్ 24. ఈ తేదీల్లో ఏదో ఒకదానిని ఫైనల్ చేయాలని భావిస్తున్నారు. త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. కీలక సన్నివేశాల్లో రామ్ చరణ్ పాల్గొంటూ బిజీగా ఉన్నారు. సినిమాను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు టీమ్ కష్టపడుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ముఖ్య పాత్రల్లో శివరాజ్ కుమార్, జగపతిబాబు , అలాగే 'మిర్జాపూర్' ఫేమ్ దివ్యేందు శర్మ కనిపించనున్నారు. సంగీతాన్ని ఏఆర్ రెహమాన్ అందిస్తుండగా, ఇప్పటికే విడుదలైన పాటలు మంచి స్పందన పొందాయి. మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమా మీద అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. రిలీజ్ డేట్‌పై క్లారిటీ రాగానే ప్రమోషన్స్‌ను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేలా యూనిట్ ప్లాన్ చేస్తోంది.




PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656